




# కరపత్రం

SINCE 2014

శనివారం ఆగస్ట్ 16 2025 | సంపుటి :0 | సంచిక :301 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని మోదీ



దిల్లీ: దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 3 వేల మంది ట్రాఫిక్ పోలీసులు విధుల్లో ఉన్నారు. మహానగరం యావత్తు కెమెరా నిఘాను పటిష్ఠం చేశారు. 'నయా భారత్' ఇతివృత్తంతో ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రధాని మోదీ వరుసగా 12వసారి ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేశారు. రెండు ఎంఐ 17 హెలికాప్టర్లు ఇక్కడ పూలవర్షం కురిపించాయి.

## భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం: ప్రధాని మోదీ

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు.

సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

## గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో పరిపాలన
- అధికారం చేపట్టగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..



సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు.

పేజి 2లో ▶



## నీటి వాటాల విషయంలో రాజీలేదు

కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం
గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం

2లో..

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర
పెట్టుబడుల కోసం తిరుగుతూ..సొంతవారిని వదులుకుంటామా
క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

2లో..

## పదవి వచ్చేటప్పుడు వస్తుంది.. ఎవరూ ఆపలేరు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



హైదరాబాద్: తనకు మంత్రి పదవి ఇవ్వలేదని.. కనీసం తన నియోజకవర్గ అభివృద్ధికి నిధులైనా మంజూరు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

“పదవులు మీకే.. పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను. సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశాను. మంత్రి వద్దకు వెళ్లి అడిగినా మునుగోడు నియోజకవర్గంలో కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. పనులు చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమంటున్నారు. బిల్లుల పని నా చేతిలో లేదు.. సీఎం చేతిలో ఉంటుంది. పనులు చేయాలని ప్రజలు ఒత్తిడి చేస్తున్నారు. నాకు పదవి ఇవ్వలేదు.. కనీసం నిధులైనా మంజూరు చేయండి. పదవులు మీరే తీసుకుని అనుభవించండి. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి. పదవి వచ్చేటప్పుడు వస్తుంది.. మనల్ని ఎవరూ ఆపలేరు” అని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం



హైదరాబాద్:

నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి వర్షం కురిసింది. పటాన్‌చెరు, కూకట్‌పల్లి, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట, బాలానగర్, సికింద్రాబాద్, తిరుమలగిరి, జవహర్‌నగర్, ప్యాట్నీ, మేడ్చల్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. రోడ్లపైకి వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇవాళ, రేపు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే వీలుందని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంటూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం ఆగస్ట్ 16 2025

## రాఘవపూర్ గ్రామంలో ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాఘవపూర్ ప్రాథమిక పాఠశాలలో 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీజీ చిత్రపటానికి పూల మాలవేసి జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురుమాట్లాడుతూ... ఎంతోమంది త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్రం నేడు మనము స్వేచ్ఛ జీవులుగా జీవించడానికి వారి యొక్క కృషి పట్టుదల కావున వారి ఆశయాల మేరక అడుగుజాడల్లో ఉండాలని వారినీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. సత్యనారాయణ రెడ్డి,జగన్, పి.హనుమంత్ రెడ్డి, ప్రధానో పాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయుడు శ్రీశైలం, పంచాయతీ సెక్రెటరీ వేమారెడ్డి,ఎం.గోపాల్ రెడ్డి ,ఎం.రాజేందర్ రెడ్డి, జంగయ్య,ఆంజనేయులు, సత్యనారాయణ, అంగన్వాడి టీచర్ పుల్లమ్మ, గ్రామస్తులు, బాల బాలికలు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్‌లో బిఆర్ఎస్ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

బిఆర్ఎస్ అంబర్‌పేట్ డివిజన్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ జాతీయ జెండాను ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్ధార్థ ముదిరాజ్, "ఎనెన్నో త్యాగఫలంగా మనకు లభించిన స్వాతంత్రాన్ని కాపాడుకోవాలి. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల ఆత్మలకు శాంతి చేకూరాలి" అని కోరారు. దేశ ప్రజలకు, ముఖ్యంగా అంబర్‌పేట్ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆమనూరు సతీష్, రామారావు యాదవ్, సందని, నర్సింగ్ రావు, సలీమ్, సూరి, రాజేష్, కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోటార్స్ నూతన కార్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

పరిగి పట్టణంలోని కొడంగల్ రోడ్డులో లక్నాపూర్ గేట్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ మోటార్స్ కార్ సర్వీసింగ్ ,మల్టీ స్పెషాలిటీ మెకానిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి షాప్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం యాజమాన్యం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కే .శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, వెంకట్రాంరెడ్డి, రవికాంత్ రెడ్డి, అనంత్ రెడ్డి, షోయబ్,కనకం మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ను ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్

వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో 79 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో స్పీకర్ తో పాటు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,ఎస్పీ నారాయణ రెడ్డి,ఆత్మ కమిటీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు



79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పరిగి మండలం నారాయణపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణ ముందు జాతీయ జెండా ఆవిష్కన చేయడం జరిగింది. ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్వేతా సుధాకర్ రెడ్డి తెలిపారు.నారాయణపూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన సమీనా సుల్తానా కు సంబంధించిన ప్రోసిడింగ్ కాపీని ఇందిరమ్మ ఇంటి కొరకు భూమి పూజ చేసి వారి కుటుంబ సభ్యులు అయినా అజీజ్ కు ప్రోసీడింగ్ కాపీని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఝాన్సీ బందయ్యా, సెక్రటరీ సి. శ్రీనివాస్, యూసుఫ్, గోపాల్ బి. కిష్టయ్య, మజీద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఎర్రకోటపై ఎగిరే జెండా తాడుకూ ఓ చరిత్ర

**ప్రధాని ప్రసంగంలోకి కీలక అంశాలు..**

"దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేయనున్నాం. దేశంలో అవకాశాలు చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకొంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం"

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్""తూర్పు భారత్‌లో ప్రదేశాలను దేశంలోని మిగిలిన భాగాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం""మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేను ఓ గోడలా అడ్డం పడతాను""ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రైవేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ.15,000 అందజేస్తాం""మన వ్యాపారులు దేశీయ ఉత్పత్తులను బోర్డులపై రాసి ప్రదర్శించాలని కోరుకుంటున్నాను""సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనున్నాం" "శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్తులో సొంతంగా స్పేస్ స్టేషన్ కూడా ఏర్పాటుచేసేందుకు ప్లాన్ చేస్తోంది"

# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

మొదటి పేజీ తరువాయి

పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్య్రం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం.



ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. ఢిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు ఢిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి ఢిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## నీటి వాటాల విషయంలో రాజీలేదు

మొదటి పేజీ తరువాయి



కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి తేడా వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం ఆగస్ట్ 16 2025

## డిజిటల్ ప్రపంచంలో చెలరేగిన ప్రభంజనం

# భారత సెర్చ్ ఇంజన్ "కామెట్"

### శివప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్

ఈ ప్రభంజనం రాబోయే కొన్ని దశాబ్దాల శతాబ్దాల వరకు ప్రపంచాన్ని కుదుపు కుదిపే అద్భుతం.అమెరికా వాషింగ్టన్ వైట్ హౌస్ నుండి భారత్ ఢిల్లీ లోని నార్త్ బ్లాక్ వరకు, సిలికాన్ బోర్డు రూముల నుంచి ముంబైలోని టెక్ పాస్ ల వరకు ఈ విషయం ఇప్పుడు ప్రధాన చర్చా విషయం.


- ఇది రాజకీయ యుద్ధం కాదు
- ఇది భారత డిజిటల్ సార్వభౌమత్వం

డిజిటల్ స్వాతంత్రం కొరకు భారత్ పెనుగులాట ఫలించింది.దశాబ్దాలుగా ప్రపంచంపై అమెరికా డిజిటల్ ఆధిపత్యం కొనసాగుతున్నది. దానికి ఇప్పుడు భారత్ చెక్ పెట్టింది.ప్రపంచ సమాచారం అంతా ఇప్పటివరకు అమెరికాకు చెందిన కొన్ని కంపెనీలకు చేరేది.గూగుల్, ఫేస్ బుక్,వాట్సప్,ఇన్స్టాగ్రామ్,ట్విట్టర్ లు మొత్తం సమాచార వ్యవస్థను గుప్పిట పట్టి ఉంచాయి.ఇవి కేవలం యాప్ లు కావు. ప్రపంచ మానవాళి అలవాట్లను,ఆలోచనను,వ్యవహారాన్ని నియంత్రిస్తూ వస్తున్న అస్త్రాలు.

**● ఈ యాప్ లు ప్రపంచ ప్రజలకు సూచనలు అందించే ప్రధాన ద్వారాలుగా,మెయిన్ గేట్లుగా పనిచేస్తున్నాయి**

మనం గూగుల్ లో వెతికే సమాచారాన్ని ఈ కంపెనీల యాప్ లు నియంత్రిస్తున్నాయి. మనం పంపే మెసేజ్ లను గమనిస్తున్నాయి. మనం ఎవరితో మాట్లాడుతున్నాం,మనం కొనుగోలు చేసే వస్తువుల పట్ల మన ఆసక్తి ఏమిటి, మనకు ఏఏ విషయాల పట్ల ఆసక్తి ఉంది, మనం కొనుగోలు చేసే వస్తువుల సమాచారం అంతా అమెరికాలోని ఈ యాప్ లు నడిపే కంపెనీల వద్దకు చేరిపోతుంటాయి.మన ఈ సమాచారం అంతా కేవలం వ్యాపారం కొరకు మాత్రమే ఈ యాప్ లు వాడుకోవడం లేదు. అమెరికా రాజకీయ,వ్యూహాత్మక లాభాల కొరకు ఈ యాప్ లను ఉపయోగిస్తున్నారు.ఇంటర్నెట్ ద్వారా 140 కోట్ల భారతదేశ జనాభా ఈ కంపెనీలకు అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్నాయి.

● మన ఈ పరాధీన స్థితిని అవకాశంగా భావించిన




**అమెరికా మనల్ని శాసించాలని ప్రయత్నిస్తూనే ఉంది. మన దేశంపై 50 శాతం సుంకాలు విధిస్తామని బెదిరించి లొంగదీసుకోవాలనే టెంపరితనం ఈ యాప్ ల వల్లనే**

అమెరికా టారిఫ్ ల బెదిరింపులకు ధీటుగా భారత్ వెంటనే జవాబిచ్చింది.
అమెరికా ఎగుమతులు దిగుమతుల పై భారత్ నిషేధం విధించింది.దీనితో అమెరికా థింక్ టాంక్ మేధావులందరూ దిగ్భ్రాంతికి లోనయ్యారు.మొదటి సారి అమెరికా మీడియా, భారత ధృఢ సంకల్పం పై వార్తలు రాస్తూ.. భారత్ చేసిన తిరుగుబాటు పట్ల తమ హెడ్ లైన్స్ వార్తలు ప్రచురించాయి.భారత తిరుగుబాటు ఒక ప్రాథమిక ప్రతిఘటన మాత్రమే. అసలు విషయం డిజిటల్ ప్రపంచ పోరాటం.పొద్దున లేస్తూనే అమెరికా సోషల్ మీడియా యాప్ లను వాడుతున్న మన పరాధీన స్థితిని మార్చడం భారత్ అసలు పోరాటం.

**● మన పిల్లల హోం వర్క్ నుండి వ్యాపార అంచనాలు, ప్రొజెక్షన్ వరకు అమెరికా సోషల్ ప్లాట్ ఫాం లపై ఆధార పడుతున్న స్థితి నుండి స్వతంత్రత సాధించడం భారత్ లక్ష్యం**

**● ఇలా అమెరికా యాప్ లపై ఆధారపడడం డిజిటల్ బానిసత్వం**

మన ఫోటోలు, మెసేజ్ లు, వీడియోలు, సెర్చ్ లు అన్నీ ఈ యాప్ ల ఆధారంగానే జరుగుతున్నాయి.ఈ స్థితి నుండి స్వాతంత్రం సాధించాలని భారత్ నిశ్చయించుకున్నది.

**● ఆ సంకల్పం నుండి పుట్టిందే కామెట్.**

గూగుల్ ను మించిన సామర్థ్యంతో భారత్ రూపొందించిన ఈ సెర్చ్ ఇంజన్ లాంచింగ్ చేసిన 24 గంటల్లో 100 దేశాలు ఈ కామెట్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్నాయి

**● ఇది స్వాతంత్ర శంఖారావం**

మన కామెట్ దెబ్బతో సిలికాన్ వ్యాలీ లోని టెక్ కంపెనీల షేర్ లు పతనమవడం ప్రారంభమయ్యింది.అమెరికా టెక్ కంపెనీలు సిలికాన్ వ్యాలీలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించాయి.అమెరికా పాత్రికేయులు గూగుల్ బాద్షా కష్టాల్లోకి నెట్టబడ్డాడని బహిరంగంగా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ వార్తలు ప్రచురించారు.

**● ఈ వార్తల పట్ల మన భారత మీడియా మౌనంగా ఉంది**

భారత మీడియాకు కేవలం అనుత్పాదక రాజకీయ విషయాలు మాత్రమే వార్తాంశాలు.నడుస్తున్న చరిత్రకు డిజిటల్ ప్రపంచం ఒక ఇరుసు.అందుకే భారత్ తన స్వంత సెర్చ్ ఇంజన్ రూపకల్పన చేసింది.భారత సెర్చ్ ఇంజన్ వల్ల మన దేశ సమాచారం మన చేతుల్లో సురక్షితంగా ఉంటుంది.

**● కామెట్ ఇప్పుడు ప్రపంచ ప్రభంజనం**

కామెట్ 23 భారతీయ భాషలలో సెర్చ్ చేసే సౌలభ్యం కల్పించింది.
మన మాతృ భాషలో ఆడియో,వీడియోల సమాచారం లభించే వెసులు బాటు కల్పించింది కామెట్.కామెట్ మన ఖర్చు తగ్గించడమే కాకుండా, మామూలు భారతీయుడికి కూడా సమాచారం అందిస్తుంది. UPI లాగా చదువురాని పామరుడు కూడా ఈ డిజిటల్ ప్రపంచంలో విహరించవచ్చు.సమాచారం పొందవచ్చు.ఇది కామెట్ గొప్పదనం.

**● చైనాను మించిపోయిన భారత్ సెర్చ్ ఇంజన్**

చైనా మనకంటే ముందే తమ స్వంత సెర్చ్ ఇంజన్ "బైడూ" ను ప్రారంభించింది. చైనా సెర్చ్ ఇంజన్ కేవలం చైనా భాషల్లోనే సమాచారం అందిస్తుంది.
కానీ భారత సెర్చ్ ఇంజన్ "కామెట్" ప్రపంచ భాషలన్నిటిలో ఉపయోగించే సౌకర్యం కలిగించింది.భారత్ మొదటి దశలో 32 దేశాల్లో ఈ డిజిటల్ లావాదేవీలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నది.ఆస్ట్రేలియా,ఇండోనేషియా,అరబ్ దేశాలు,ఆఫ్రికా దేశాల్లో ఈ సెర్చ్ ఇంజన్ తో వ్యాపార లావాదేవీలు నిర్వహించే వ్యూహంతో కదులుతున్నది.దీనితో అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి భారత్ అతిపెద్ద సవాల్ కాబోతున్నది.కామెట్ అమెరికాకు ఒక వార్నింగ్ బెల్ అని ప్రపంచ విశ్లేషకులు అంటున్నారు.ఇది నిజం కూడా.అమెరికా సోషల్ మీడియా యాప్ లైన గూగుల్,వాట్సప్,ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ లు ఉపయోగించే భారతీయుల వాడకం తగ్గిపోతుందని అమెరికా బెంబేలెత్తుతున్నది.భారతీయులే అమెరికా యాప్ లకు ఆదాయ వనరు సమకూరుస్తున్నారు.భారతీయులు కామెట్ వాడడం మొదలుపెడితే అమెరికా యాప్ లు అతిపెద్ద ఉపద్రవాన్ని ఎదుర్కొంటాయి.భారత్ వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టా లాంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాం లను కూడా ప్రవేశ పెట్టబోతున్నది.భారత సంకల్పాన్ని, భారత్ సాధించిన ఈ విజయాన్ని అంచనా వేసిన అమెరికా అధ్యక్షుడు నేల మీదికి దిగివచ్చాడు.భారత్ తో వ్యాపార సంబంధాలు యధావిధిగా కాపాడుకోవాలని తాపత్రయ పడుతున్నాడు.

**● భారత్ అడుగులను గమనించిన ట్రంప్, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీని అమెరికాకు ఆహ్వానించాడు**

కామెట్ కేవలం ఒక డిజిటల్ ప్లాట్ ఫాం మాత్రమే కాదు. కామెట్ ప్రపంచ వాణిజ్య రీతులను మార్చబోయే ఒక ఆయుధం అని టెక్ కంపెనీల ప్రతినిధులు ప్రకటిస్తున్నారు.కామెట్ కేవలం ఒక సెర్చ్ ఇంజన్ యాప్ మాత్రమే కాదు. భారత డిజిటల్ సార్వభౌమ ప్రపంచానికి ఒక సంకేతం. మన దేశం ఇప్పుడు ఆత్మ నిర్భర స్థితిలో ఉంది.అమెరికా అధ్యక్షుడైనా, ఇంకెవరైనా సరే మన ఆత్మ నిర్భరతకు తల ఒగ్గాల్సిందే.ఇది ఆధునిక భారతం.మన దేశ స్వాభిమాన జ్యోతిని వెలిగించిన ఈ సంకల్పం ఎవరి కొరకూ ఆగదు ల,అడగకూడదు.ఈ సెర్చ్ ఇంజన్ కామెట్ సాంకేతిక లోతుల గురించి మన భారత మీడియా,సోషల్ మీడియా ఇకపై స్పందించక తప్పదు.పొద్దున లేస్తే తిట్ల రాజకీయాలను,కుట్ర రాజకీయాలను మాత్రమే ప్రసారం చేసే మీడియా ఇకపై నిర్మాణాత్మక విషయాల పట్ల స్పందించక తప్పదు. లేకపోతే ప్రజాభిమానం కోల్పోక తప్పదు.అభినవ భారత స్వాభిమానం వర్ధిల్లాలని సాధారణ భారతీయుడు కూడా కోరుకుంటున్నాడు. సామాన్య పౌరుని ఈ ఆకాంక్ష ఫలించాలని అందరమూ కోరుకుందాం.

## మేడ్చల్ సెయింట్ ఆన్స్ హై స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ లోని సెయింట్ ఆన్స్ హై స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్ధు రత్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యావేత్త కొండా సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ, జాతీయ గీతం ఆలపించిన అనంతరం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తితో, చదువులో, క్రీడలలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, ఉపన్యాసాలు, పిరమిడ్స్ ఆకట్టుకున్నాయి.

## సర్దార్ పాపన్న గౌడ సంఘంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
బోడుప్పల్ మున్సిపాలిటీలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం, చెంగిచెర్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించింది. సంఘ అధ్యక్షుడు బండి సురేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువత, మహిళలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## మార్కండేయ మందిరానికి విరాళం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో శ్రీ శివ భక్త మార్కండేయ మందిర నిర్మాణానికి జక్కుల అమరేందర్ ఏఈ, తండ్రి భూమయ్య రూ.51,116 విరాళం అందించారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం మాట్లాడుతూ, అమరేందర్ కుటుంబానికి స్వామి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు. ఈ విరాళంతో అమరేందర్ మందిర పునర్నిర్మాణంలో రాజపోషకులుగా సభ్యత్వం పొందారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సురభి నవీన్



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యమని, 200 ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు.

## అయిలాపూర్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
కోరుట్ల సమీపంలోని అయిలాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్సీ స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ మేనేజర్ గట్ల అన్వేష్ నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వి. రామకృష్ణ, ఉపాధ్యాయులు, యువజన సభ్యులు, పూర్వ విద్యార్థులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అయిలాపూర్ లో జాతీయ జెండా ఆవిష్కరణ



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం కోరుట్ల టౌన్**
79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, కోరుట్ల నియోజకవర్గంలోని అయిలాపూర్ గ్రామంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నిమిషకవి నవీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగజీవులు కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సభ్యులు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్ సైన్స్ ల్యాబ్ వాహనం ప్రారంభం


**సంగారెడ్డి జిల్లా/ కరపత్రం ప్రతినిధి / ఆగస్టు 15.**



విద్యాశాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ సైన్స్ ల్యాబ్ వాహనాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలో ప్రారంభించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపైన అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ సిద్ధారెడ్డి, సీఎంఓ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## 19 నుంచి ప్రత్యేక గుర్తింపు శిబిరం

**సంగారెడ్డి జిల్లా/ కరపత్రం ప్రతినిధి ఆగస్టు 15.**




దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక గుర్తింపు శిబిరాలు ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. 19న నారాయణఖేడ్, 20న సంగారెడ్డి, 21న జహీరాబాద్ భవిత కేంద్రాల్లో శిబిరాలు జరుగుతాయని చెప్పారు. 18 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులు శిబిరాలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

## నేటికీ ప్రజలకు దరిచేరని స్వతంత్ర ఫలాలు

**- కేవీపీయస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్.**

**కరపత్రం ప్రతినిధి ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 15**



ప్రజా సంఘాల కార్యాలయంలో స్వతంత్రం జెండా ఆవిష్కరణ... స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్న నేటికీ కూడా ప్రజలకు పూర్తిస్థాయిలో స్వతంత్ర ఫలాలు అందడం లేదు పాలకులు ప్రజల ఓట్లతో ప్రజలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి గెలుస్తున్నారు తప్ప ఏ ఒక్క ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదు అదే సందర్భంలో రాష్ట్రంలోనే విద్యల వైద్యంలో అత్యంత వెనుకబడిన కొమరం భీం జిల్లా నేటికీ ప్రజలు అనేక అవస్థలు పడుతున్నట్టు పరిశీల కనపడుతుంది ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు రోడ్లు రహదారులు లేక ప్రజలు అత్యవసరమైతే ఆస్పత్రి వెళ్లాలన్న అరచేతిలో ప్రాణం పెట్టి వెళ్ళవలసిన పరిస్థితి కనపడుతుంది అంతేకాకుండా జిల్లాలో విద్య వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంగా గురవుతుంది ప్రజలకు వైద్య సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటు లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ లో లక్షల రూపాయల అప్పు చేసి వైద్యం చేసుకుంటున్నాడు అంతేకాకుండా జిల్లా కేంద్రంలో సాంకేతిక విద్య లేకపోవడం వల్ల ఇక్కడ యువకులు విద్యల వెనుక పడుతున్నారు ఇప్పటికైనా పాలకులు జిల్లాల విద్యా వైద్య అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడ్డం.టికానంద్ గొడిశాల కార్తీక్ సిఐటి యూ జిల్లా అధ్యక్షులు రాజేందర్ డివైఎఫ్ఐ నాయకులు తిరుపతి %ఘుస్త్రం% జిల్లా అధ్యక్షురాలు మాలాశ్రీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

**కరపత్రం ప్రతినిధి ఆత్మకూర్**

ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఆదిత్య ఫర్టిలైజర్ యజమాని కందికొండ అశోక్ 5000 వేల రూపాయల విలువగల పరీక్ష ప్యాడులు పెన్నులు పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేశారు విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు పరీక్షల్లో ఉతితీర్ణత సాధించి కష్టపడి చదివి పై స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు సమాజానికి సేవ చేయాలని విద్యార్థులు ఎంతో ఎత్తు ఎదగాలని భారత దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని దేశానికి ఎంతో సేవ చేసి ప్రజల మన్నువలు పొందాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు తదితరులు అందరు పాల్గొన్నారు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసిన ఫర్టిలైజర్ యజమాని కందికొండ అశోకుని ఉపాధ్యాయులు అభినందిస్తూ ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని విద్యార్థులకు అండగా ఉండాలని అతనికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఉత్తమ రవాణా శాఖ అధికారి గా అవార్డు అందుకున్న సంఘం

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సంఘం వెంకట పుల్లయ్య**

**కరపత్రం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 15**

కొత్తగూడెం ఆగస్టు 15 ( ):భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్‌గా, అలాగే అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య , తన వృత్తి ద్వారా సమాజానికి రోడ్డు భద్రత %-% ప్రమాదాలు నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ, ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందించారు.రోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాలు పురస్కరించుకొని హెల్మెట్స్ పంపిణి చేయడం,ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు, పెండ్లి రోజు వంటి ప్రత్యేక సందర్భాలలో, అలాగే లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సందర్భాలలో కనీసం ఒక మొక్కను నాటి ప్రేమతో పెంచాలని పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సహిస్తున్నారు. రక్తదానం ద్వారా అవసరార్థుల ప్రాణాలను కాపాడాలని,రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి చేర్చేలా చర్యలు తీసుకుని గుడ్ సమారిటన్ గా నిలవాలని పౌర బాధ్యతను గుర్తు చేస్తున్నారు.ఈ సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ రవాణా శాఖ అధికారి గా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ అవార్డును రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి తోడ్పాటు అందించిన జిల్లా రవాణాశాఖాధికారి వి.వెంకట రమణ కి, ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ కి, అలాగే నాతో పాటు విధుల నిర్వహణలో భాగస్వామ్యమైన అందరికీ



హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ప్రోత్సాహం అందించిన అందిస్తున్న రవాణా శాఖ ఉన్నతాధికారులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు నా వృత్తిపట్ల మరింత బాధ్యతను పెంచింది. ఇకపై ఇంకా ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తాను అని తెలియజేసారుఅలాగే వారితో పాటు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా టీజీవో కార్యవర్గ సభ్యులు, గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు రవాణా శాఖలోని ఉద్యోగులందరికీ టీజీవోస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.

## అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాలి

**- దశాబ్దాలు గడుస్తున్నా పేదల దరిచేరని స్వతంత్ర ఫలాలు**
**- ఆర్థిక వ్యత్యాసాలు, మతోన్మాదం దేశపురోగమనానికి విఘాతం**
**- ఇండిపెండెన్స్ వేడుకల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కరపత్రం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15**

కొత్తగూడెం ఆగస్ట్ 15( ): దేశంలో ఆర్థిక అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, ఈ పరిస్థితు అధిగమించి అసమానతలు లేని భారతావని ఆవిష్కృతం కావాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం




నియోజకవర్గ పరిధిలోని సిపిఐ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సెయింట్ మేరీస్ పాఠశాల, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, ఆటో స్టాండులు, హమాలి కార్మికుల అడ్డాలు, చిరువ్యాపారులు కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు, ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ పరిపాలకుల నుంచి దేశానికి విముక్తి లభించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు పేదల దరిచేరలేదన్నారు. దేశం అభివృద్ధిచెందుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ ఆ అభివృద్ధి ఫలాలు ప్రజలవైపు విస్తరించడం లేదని, తొంబై శాతం దేశ సంపద పదిమంది బకాసురుల చేతిలో మగ్గుతుండగా కేవలం పది శాతం సంపద 90శాతం ఉన్న ప్రజల చేతిలో ఉందని అన్నారు. మతం పేరుతో, కులంపేరుతో సమాజాన్ని విభజిస్తూ కేంద్రం పబ్బం గడుపుకుంటోందని, కేంద్రం కుయుక్తులను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, యాంద్ర మహేష్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామంటే మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**కరపత్రం ప్రతినిధి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం 15**

79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అక్కనపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ స్వతంత్రం 79 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎందరో త్యాగదనుల ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం వారి ఆశయాలను కొనసాగిస్తూ భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు హరిగర్థిరంగు యాత్రలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని నినాదంతో వారు ప్రతి ఇంటి పైన జెండా ఎగరవేసి జాతీయ గౌరవాన్ని పెంపొందించే విధంగా గత వీరుల త్యాగాలను స్మరిస్తూ వికసిద్భారత్ ను నిర్మిద్దాం మన దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు. జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్. మాజీ సర్పంచ్ మాలోతు రాజకుమార్. ఎస్టి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు సునావత్ మోహన్ నాయక్. గూగుల్ తిరుపతి నాయక్. ఇరుగుదిల్ల రాజకుమార్ .తీగల శ్రీనివాస్ గౌడ్. జంగపల్లి శ్రీనివాస్. సాంకే సంతోష్. వేముల ప్రసాద్ .కాశ బోయిన సుమను. బానోత్ అనిల్. చింతల లింగారెడ్డి . సలేంద్ర తిరుపతి.లౌడియా రైనా నాయక్. ముఖిస సమిరెడ్డి . దారణ రాజ్ . ఎడబోయిన శ్రీధర్ రెడ్డి.నేరెళ్ల రమేష్. ప్రభాకర్ రెడ్డి. కొండ్లె సంజీవరెడ్డి. బొంకూరి వెంకటేష్. మిట్టపల్లి కుమార్. జీల కనకయ్య బొడిగ ప్రవీణ్. జంగపల్లి యాదగిరి. దూలం మల్లేశం. జెట్టి జయకృష్ణ. పోలోజు రవీందర్. చొప్పరి కుమార్. ఆవుల కుమార్. జై జవాన్ జై కిసాన్ నినాదాలతో జెండా వందనం సమర్పణ చేయడం జరిగినది



## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 15**

జాతీయ జెండాను ఆవిష్కరించి,జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 08.30 గంటలకు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి,అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని




అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం,ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు.భిన్న భాషలు,భిన్న జాతులు,భిన్న మతాల కలయిక మన భారత దేశం అని,ఇన్ని విభిన్న సంస్కృతి,సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం మరియు ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని,భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు.ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని,ప్రజలు



పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్ శ్రీనివాస్,ఇ.శ్రీనివాస్ డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.